క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

తెలకపల్లి: మండలంలోని రాకొండ పరిధి 33 కేవీ లైన్ కింద ఉన్న చెట్లను ఆదివారం తొలగిస్తున్నట్లు ఏఈ సంతన్‌తే శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. సాయంత్రం 4.45 గంటల నుంచి 6.45 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని పేర్కొన్నారు. పెద్దూరు, గోలగుండం, విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో ఉన్న గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తునట్లు వివరించారు.

రేపటి నుంచి సమ్మర్ క్యాంపు

కొల్లాపూర్: పట్టణంలోని మినీ స్టేడియంలో సమ్మర్‌క్యాంపు ఏర్పాటు చేస్తున్నట్లు రత్నగిరి ఫౌండేషన్ కన్వీనర్ కేతూరి ధర్మతేజ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 6వ తేదీ నుంచి క్యాంపు ప్రారంభమవుతుందన్నారు. టేబుల్ టెన్నిస్, బాస్కెట్‌బాల్, షటిల్, క్యారమ్స్, అథ్లెటిక్స్ శిక్షణలతో పాటు, మహిళల కోసం ప్రత్యేకంగా షటిల్ కోర్టు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. ఆసక్తి గల విద్యార్థులు మినీ స్టేడియం దగ్గర తమ పేర్లను నమోదు చేసుకోవాలని ఆయన కోరారు.

యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడి నియామకం

లింగాల: మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు డాక్టర్ శ్రీనివాస్‌రాథోడ్ అచ్చంపేట అసెంబ్లీ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా నియమితులయ్యారు. శనివారం రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేనారెడ్డి నియామక పత్రం అందజేశారు. యూత్ కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

ఆలయ పనుల పరిశీలన



పెంట్లవెల్లి: మండల కేంద్రంలో ఆకుతోట అభయాంజనేయస్వామి, గణపతి శివాలయ నూతన దేవాలయాల నిర్మాణం పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా శనివారం నిర్మాణ పనులను గ్రామస్తులు, ఆలయ కమిటీ సభ్యులు, దాతలు పరిశీలించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శశికళ, భీంరెడ్డి, వెంకట్‌రెడ్డి, నరేంద్రాచారి, బక్కన్నగౌడ్, సుజాత తదితరులు పాల్గొన్నారు.

జాయింట్ సెక్రెటరీగా మల్లికార్జున్

అచ్చంపేట రూరల్: అమ్రాబాద్ మండలం మాధవానిపల్లికి చెందిన కుంద మల్లికార్జున్‌ను యూత్ కాంగ్రెస్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీగా యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేనరెడ్డి నియమించారు. ఈ మేరకు శనివారం అచ్చంపేటలో ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ నియామక పత్రాన్ని అందజేశారు. సహకరించిన ఎమ్మెల్యేకు, రాష్ట్ర అధ్యక్షుడికి కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ నాయకులు హర్షం ప్రకటించారు.

కాంగ్రెస్‌లో చేరిక

లింగాల: మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ చెందిన పలువురు మైనార్టీ యువకులు శనివారం అచ్చంపేటలో ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సమక్షంలో కాంగ్రెస్‌లో చేశారు. ఎమ్మెల్యే వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మండల కో ఆప్షన్ మెంబర్ షఫీ, నాయకులు ముక్తార్ పాల్గొన్నారు.

7న సీపీఐ సమావేశం

కొల్లాపూర్: పట్టణంలోని మహెబూబ్ ఫంక్షన్ హాల్‌లో సీపీఐ నియోజకవర్గ స్థాయి జనరల్ బాడీ సమావేశాన్ని ఈ నెల 7న నిర్వహించనున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు ఎస్ఎండీ ఫయాజ్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. నియోజకవర్గంలోని 7 మండలాల పరిధిలో గల జిల్లా కమిటీ సభ్యులు, ముఖ్య నాయకులు హాజరుకావాలని పేర్కొన్నారు. రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు, సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బాల్‌నర్సింహ హాజరవుతారన్నారు.

బుక్‌లెట్ విడుదల

కొల్లాపూర్: బీజేపీ బందీఖానా నుంచి దేశాన్ని విముక్తి చేయాలని సీపీఎం రూపొందించిన బుక్‌లెట్ కాపీలను శనివారం ఆవిష్కరించారు. సీపీఎం మండల కార్యదర్శి శివవర్మ , సలీం, తారాసింగ్, సురేందర్ తదితరులున్నారు.

జిల్లా ప్రజల క్షేమం కోసం ప్రార్థించాలి

నాగర్‌కర్నూల్ క్రైం: జిల్లా ప్రజల క్షేమం కోసం హజ్ యాత్రికులు ప్రార్థించాలని ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్‌రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని ఓ గార్డెన్‌లో జిల్లా హజ్ సొసైటీ అధ్యక్షుడు షేక్ ఫరీద్ అహ్మద్ అధ్యక్షతన జరిగిన శిబిరానికి ఎమ్మెల్యే హాజరై మాట్లా డారు. మహబూబ్‌నగర్‌కు చెందిన అలీం ముఫ్తి ముహమ్మద్ హాఫీజ్ ఫైజుద్దీన్ యాత్రికులు హజ్ సందర్భంగా చేపట్టబోయే కార్యక్రమాలను వివరించారు. అనంతరం ఆయన వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో కలిసి హజ్ యాత్రకు వెళ్లే వారికి టీకాలు వేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు హబీబ్ ఉర్ రెహమాన్, కౌన్సిలర్లు శ్రీనివాసులు, ముహమ్మద్ నిజాం పాల్గొన్నారు.



కనీస వసతులు కరువు



ఉప్పునుంతలలో రైతు పొలంలో భూమి చదును చేస్తున్న కూలీలు

● నీడ, తాగునీరు లేక అల్లాడుతున్న కూలీలు

ఉప్పునుంతల: మండలంలో కొనసాగుతున్న జాతీయ ఉపాధిహామీ పనుల వద్ద అధికారులు కనీస వసతులు కల్పించడంలేదు. పనుల వద్ద తాగునీరు, నీడ వసతి లేక పోవడంతో కూలీలు ఎండలకు ఇబ్బందులు పడుతున్నారు. ఈ ఏడాది ఎండలు తీవ్రంగా ఉండటంతో కనీసం పనుల వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు కూడా అందుబాటులో ఉంచకుండ నిర్లక్ష్యం చేస్తున్నారు. ప్రస్తుతం వ్యవసాయ పనులు లేకపోవడంతో కూలీలు ఉపాధి పనుల వైపు మొగ్గుచూపుతున్నారు. గత నాలుగైదు వారాలుగా కూలీలు అధిక సంఖ్యలో పనులకు వెళ్తున్నారు. ఏ గ్రామంలో చూసినా వందల సంఖ్యలో కూలీలు పనులు చేస్తూ పొలాల్లో కన్పిస్తున్నారు. భూమి చదును, చెట్ల తొలగింపు, ఫీడర్ చానల్ పనులు, కేఎల్ఐ పిల్ల కాలువ వెంట చెట్లను తొలగిస్తూ పూడిక మట్టిని తీసే పనులు చేస్తున్నారు. కూలీలకు చేసిన పనులకు రెండు వారాలకు ఒకసారి వేతనం డబ్బులు ఇవ్వాల్సిఉండగా నాలుగైదు వారాల డబ్బులు పెండింగ్‌లో ఉంటున్నాయి. కొంతమంది కూలీలకు గతేడాది చేసిన పనులకు సంబంధించిన డబ్బులు అందకపోవడంతో ఆందోళన చెందుతున్నారు. మండలంలో 10038 జాబు కార్డులు ఉండగా వాటిలో 4931 జాబ్ కార్డులు యాక్టివ్‌గా ఉన్నాయి. మొత్తం కూలీలు 20821 మంది ఉన్నారు. 2024–25 ఆర్థిక సంవత్సరానికిగాను 2.30 లక్షల పనిదినాలు కల్పించాలనే లక్ష్యంతో అధికారులు కూలీలకు పనులు కల్పిస్తున్నారు. ప్రస్తుతం మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో పనులు కొనసాగుతున్నాయి. ఆయా గ్రామాల్లో మొత్తం 4148 మంది కూలీలు పనులు చేస్తున్నారు.

ఎండల తీవ్రతపై అవగాహన లేదు..

ప్రస్తుతం ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకొని సంబంధిత ఈజీఎస్ అధికారులు కూలీల్లో అవగాహన కల్పించాల్సి ఉంది. ఉదయం వేళల్లోనే పనులు చేసేలా చర్యలు తీసుకోవాలి. ఉదయం ఏడు గంటలలోపు పనుల వద్దకు వచ్చి 11 గంటల వరకు పనులు పూర్తిచేసేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలి. కాని దీనికి విరుద్ధంగా అధికారులు వ్యవహరిస్తున్నారు. కొన్ని గ్రామాల్లో కూలీలు ఎండలకు పనులు చేస్తూ నీరసించి పోతున్నారు. నీడ వసతి ఏర్పాటు కోసం ఆయా గ్రామాల్లో ఫీల్డ్ అసిస్టెంట్లకు ఒకటి, రెండు టెంట్లు ఇచ్చి వంతుకు గంతేసినట్లు వ్యవహరిస్తుండటంతో కూలీలు ఇబ్బందులు పడుతున్నారు. మర్రిపల్లిలో ఐదుచోట్ల పనులు జరుగుతుండగా నీడ వసతి కల్పించేందుకు ఒక షెడ్‌నెట్‌ను ఫీల్డ్ అసిస్టెంట్‌కు అందజేశారు. అది కూడా ఏ పనిచోట ఏర్పాటు చేయడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. కొన్ని చోట్ల పనుల వద్ద తాగునీరు సరిగా లేక కూలీలు అవస్థలు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు పనుల వద్ద కనీస వసతులు కల్పించడంతోపాటు రెండు వారాలకు ఒకసారి చేసిన పనులకు వేతనం డబ్బులు అందేలా చర్యలు తీసుకోవాలని కూలీలు కోరుతున్నారు.

నాలుగు వారాల కూలి ఇవ్వాలి..



గత ఏడాది ఇదే సమయంలో నాలుగు వారాల పాటు చేసిన పనులకు ఇప్పటికీ డబ్బులు చెల్లించలేదు. ఈ ఏడాది ఇప్పటివరకు మొత్తం తొమ్మిది వారాలపాటు పనిచేస్తే ఐదు వారాల డబ్బులు మాత్రమే ఇచ్చారు. రోజుకు రూ. 200ల చొప్పున డబ్బులు బ్యాంక్ ఖాతాలో పడ్డాయి. నాలుగు వారాల డబ్బులు పెండింగ్‌లో ఉన్నాయి. పనుల వద్ద తాగునీరు, నీడ వసతి కల్పించడంలేదు.

– వర్ధం వెంకటమ్మ, ఉపాధి కూలీ, మర్రిపల్లి

అధికారులు పట్టించుకోవడం లేదు..



ఉపాధి పనుల వద్ద కనీస వసతులు కల్పించడలేదు. కొన్ని చోట్ల పనులు చేసే చోట సమీపంలో చెట్లు లేకపోవడంతో నీడ వసతి లేక ఇబ్బంది పడుతున్నాం. ఈ ఏడాది ఎండలు విపరీతంగా ఉన్నా అధికారులు మాత్రం ఏమీ పట్టించుకోవడంలేదు. మొదట్లో పనులు వద్ద కనీసం ప్రథమ చికిత్స కోసం కిట్లు అందుబాటులో ఉంచేవారు. ఇప్పుడు అవి కూడా లేవు.

– సోనమోని అల్లాజీ, ఉపాధి కూలీ ఉప్పునుంతల

ప్రత్యేక దృష్టి పెట్టాం..



ఉపాధి పనుల వద్ద మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారించాం. ఇటీవల ఈజీఎస్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులకు సమావేశం ఏర్పాటు చేసి గ్రామ పంచాయతీ నుంచి నీడ కోసం నెట్‌లు కొనుగోలు చేయాలని సూచించాం. కొన్ని గ్రామాల్లో ఇప్పటికే కొనుగోలు చేశారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాం. ఎక్కడైతే కూలీలకు బిల్లులు సరిగా అందడంలేదో వాటిని గుర్తించి పెండింగ్‌లో లేకుండ చూస్తాం.

– లక్ష్మణ్‌రావు, ఎంపీడీఓ, ఉప్పునుంతల

గ్యారంటీ పథకాలు అమలు చేస్తాం





అగ్రహారంతండాలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ, కొల్లాపూర్ మండలం కుడికిల్లలో

చారకొండ: గ్యారంటీ పథకాలు అమలు చేస్తామని డీసీసీ జిల్లా అధ్యక్షుడు, అచ్చంపేట్ ఎమ్మెల్యే వంశీకృష్ణ అన్నారు. శనివారం రామచంద్రాపురం, సిర్సనగండ్ల, అగ్రహారం తండా, వంకారాయ తండా, గైరాన్ తండా, శాంతిగూడెం, మండల కేంద్రం, తుర్కలపల్లి, తిమ్మాయిపల్లిలో నాగర్‌కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి మల్లురవి మద్దతుగా ఎమ్మెల్యే రోడ్ షోలు నిర్వహించారు. తిమ్మాయిపల్లిలో మాజీ సర్పంచ్ నాయిని మహేష్, మాజీ జెడ్పీటీసీ బీముడు నాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. జూపల్లిలో జెడ్పీ వైస్ చైర్మన్ బాలాజీ సింగ్ ప్రచారం చేశారు. రాష్ట్ర నాయకుడు మోపతయ్య, వెంకట్ గౌడ్, డీసీసీ ఉపాధ్యక్షుడు వెంకటయ్య యాదవ్, మండలాధ్యక్షుడు బాల్‌రాం గౌడ్, నాయకులు ప్రశాంత్, తిరుమల్లేష్ తదితరులున్నారు.

కొల్లాపూర్ రూరల్: మండలంలోని కుడికిల్లలో కాంగ్రెస్ అభ్యర్థి మల్లు రవిని గెలిపించాలని మండల అధ్యక్షుడు రాముడు ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం చేస్తూ గ్యారంటీ పథకాలను వివరించారు. సింగిల్‌విండో డైరెక్టర్ రఘుపతిరావు, స్వామి, కుమ్మరి కురుమయ్య, శ్రీరాములు పాల్గొన్నారు.

కల్వకుర్తి రూరల్: మండలంలోని కుర్మిద్ద, ఎల్లికట్ట గ్రామాల్లో కల్వకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కాయితి విజయ్ కుమార్ రెడ్డి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో అశోక్ రెడ్డి, బాల్‌రాజు, జంగయ్య గౌడ్, కృష్ణయ్య గౌడ్, దామోదర్ గౌడ్, పుట్ట శేఖర్ ,భూపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉప్పునుంతల: కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మల్లురవికి మద్దతుగా మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కట్టా అనంతరెడ్డి తదితరులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తిప్పర్తి జగన్ మోహన్‌రెడ్డి, సీహెచ్ శ్రీనివాసులు, శేఖర్‌గౌడ్, తిర్పతయ్య గౌడ్, రామచంద్రయ్య, శ్రీనివాసులు, వీరస్వామి, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

వెల్దండ: మండలంలోని బైరాపూర్‌లో ఇంటింటి కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మండల అధ్యక్షుడు మోతిలాల్‌నాయక్, మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, సింగల్‌విండో డైరెక్టర్లు సంజీవ్‌కుమార్, మట్ట వెంకటయ్యాగౌడు, తిరుపతిరెడ్డి, హమీద్, పుల్లయ్య, శ్రీను, జంగయ్య, రాజుయాదవ్, రమేష్, యాదమ్మ, తదితరులు ఉన్నారు.

తాడూరు: మల్లురవిని గెలిపించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి పర్వతాలు కోరారు. కార్యక్రమంలో నాయకులు మధు, వెంకటయ్య, రాములున్నారు.

కల్వకుర్తి రూరల్: మండలంలోని కుర్మిద్ద, ఎల్లికట్ట గ్రామాల్లో కల్వకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కాయితి విజయ్ కుమార్ రెడ్డి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో అశోక్ రెడ్డి, బాల్‌రాజు, జంగయ్య గౌడ్, కృష్ణయ్య గౌడ్, దామోదర్ గౌడ్, పుట్ట శేఖర్, భూపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీతోనే అభివృద్ధి సాధ్యం



తాడూరులో మాట్లాడుతున్న భరత్‌ప్రసాద్

కల్వకుర్తిరూరల్: బీజేపీతోనే అభివృద్ధి సాధ్యమని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు నీరుకంటి రాఘవేందర్‌గౌడ్ అన్నారు. శనివారం పట్టణంలోని విద్యానగర్ కాలనీలో బీజేపీ అభ్యర్థి భరత్‌ప్రసాద్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్లి మోదీ గ్యారంటీ కరపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో నరేష్‌గౌడ్, రాజుసాగర్, గంగాధరాచారి, గణేష్, సాయిచరణ్, తదితరులు పాల్గొన్నారు.

రోడ్‌షోను విజయవంతం చేయాలి..



కల్వకుర్తిలో సభాస్థలిని పరిశీలిస్తున్న ఆచారి

బీజేపీ తమిళనాడు రాష్ట్ర అధ్యక్షుడు అన్నామలై ఈ నెల 6న కల్వకుర్తిలో నిర్వహిస్తున్న రోడ్‌షోకు హాజరవుతారని జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు ఆచారి కోరారు. శనివారం పట్టణంలో రోడ్‌షో నిర్వహించే ప్రాంతాన్ని ఆయన పరిశీలించారు. శివాజీ చౌరస్తాలో నిర్వహించే సమావేశానికి నాయకులు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఆయన వెంట పార్లమెంట్ ఎన్నికల ఇన్‌చార్జ్ రఘునందన్‌రెడ్డి, దుర్గాప్రసాద్, రాఘవేందర్‌గౌడ్, రాంభూపాల్‌రెడ్డి, నర్సింహ, అభిలాష్‌రెడ్డి, నరేష్‌గౌడ్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

అమ్రాబాద్: పదర, అమ్రాబాద్ మండల కేంద్రాల్లో వేర్వేరుగా మండలస్థాయి బీజేపీ కార్యవర్గ సమావేశాలు నిర్వహించి ఎన్నికల్లో కార్యకర్తలు చేపట్టాల్సిన బాధ్యతలు, సూచనలు, సలహాలపై బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి నాగరాజు చర్చించారు. కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని సూచించారు. అచ్చంపేట ఇన్‌చార్జ్ ప్రభారి జగదీశ్వర్‌రెడ్డి, నాయకులు, నీలం రవి రామోజీ, గోలిరాజు, వెంకటయ్య, బొడ్డుపల్లి శ్రీనివాసులు, శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

తాడూరు: ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన ర్యాలీలో బీజేపీ ఎంపీ అభ్యర్థి భరత్‌ప్రసాద్ హాజరై మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం రైతులకు కిసాన్‌సమ్మాన్‌నిధి ద్వారా ఏడాదికి రూ.6 వేలు, 370 ఆర్టికల్ తొలగించడంతోపాటు, రామాలయం నిర్మాణం చేపట్టిన ఘనత ప్రధాని నరేంద్రమోదీకే దక్కుతుందన్నారు. సమావేశంలో నాయకులు దిలీపాచారి, ఆయా గ్రామాలకు చెందిన కార్యకర్తలు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

నాగర్‌కర్నూల్ క్రైం: విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి అన్నారు. శనివారం విశ్రాంత ఉద్యోగుల సంఘం నాగర్‌కర్నూల్ జిల్లా సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగాలాయన హాజరై మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా దాదాపు 4,000 మంది విశ్రాంత ఉద్యోగస్తులు ఉన్నారని వివరించారు. విశ్రాంత ఉద్యోగుల సంక్షేమాన్ని ప్రభుత్వం విస్మరించొద్దని కోరారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి శ్రీధర్, విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు.

బీసీల హక్కుల కోసం పోరాడుతాం

కల్వకుర్తిరూరల్: బీసీల హక్కుల కోసం పోరాడుతామని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పెద్దయ్యయాదవ్ అన్నారు. శనివారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికలలో పార్టీలు బీసీలకు సముచిత స్థానం కల్పించిన పార్టీలకు అండగా ఉంటామన్నారు. బీజేపీ, బీఆర్ఎస్‌లకు బీసీలకు కొన్ని సీట్లు కేటాయించిందని, కాంగ్రెస్ ఆ రెండు పార్టీలకు కన్న తక్కువగా సీట్లు కేటాయించిందని ఆరోపించారు. పెద్దయ్యయాదవ్, నాయకులు పాల్గొన్నారు.

మద్యం బాటిళ్లు స్వాధీనం

ఉప్పునుంతల: మండలంలోని తాడూరులో అధికారులు శనివారం దాడులు నిర్వహించారు. అక్రమంగా మద్యం విక్రయిస్తున్న గ్రామానికి చెందిన ఎండీ జావిద్ కిరాణం దుకాణంలో 20 ఐబీ క్వార్టర్ బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ లెనిన్ తెలిపారు. కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

నిందితుడికి రిమాండ్

నాగర్‌కర్నూల్ క్రైం: ఈ నెల 2న వనపట్లలో భార్యను గొంతుకోసి హత్యచేసిన భర్త రాములును శనివారం రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ గోవర్ధన్ తెలిపారు. గ్రామానికి చెందిన జ్యోతి (35)కి, భర్తతో తరుచుగా గొడవలు జరుగుతుండేవి. గురువారం దంపతుల మధ్య మాటమాట పెరగడంతో క్షణికావేశంలో భార్యను గొంతుకోసి రాములు పరారయ్యాడు. నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారించగా నేరాన్ని అంగీకరించడంతో రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

మహిళ అదృశ్యం: కేసు నమోదు

ఊర్కొండ: మండల కేంద్రానికి చెందిన కప్పెర అనూష శుక్రవారం రాత్రి ఇంటి నుంచి బయటకు వెళ్లింది. ఎంతకీ తిరిగి రాకపోవడంతో కుటుంబసభ్యులు వెతికినా ఆచూకీ తెలువలేదు. శనివారం భర్త ఆంజనేయులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఓటరు స్లిప్‌ల పంపిణీ

పాన్‌గల్: మండల కేంద్రతో పాటు వివిధ గ్రామాలల్లో బూత్ లెవల్ అధికారుల ఆధ్వర్యంలో ఓటరు స్లిప్‌ల పంపిణీ కార్యక్రమం కొనసాగుతుంది. శనివారం పాన్‌గల్, కొత్తపేట, దావాత్‌ఖాన్‌పల్లి గ్రామాల్లో బూత్ లెవల్ అధికారులు ఇంటింటికీ తిరుగుతూ ఓటర్ స్లిప్‌లను ఓటర్లకు అందజేశారు. ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును తప్పక వినియోగించుకోవాలని వారు సూచించారు. ఓటర్ స్లిప్‌లను ప్రతి ఓటరుకు అందించాలని జిల్లా అధికారులు సూచించడంతో దానికి అనుగుణంగా బూత్‌లెవల్ అధికారులు ఆయా స్లిప్‌లను పకడ్బందీగా పంపిణీ చేస్తున్నారు.

పోలింగ్ కేంద్రాలను సందర్శించిన సీఐ



కురుమిద్ద పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన సీఐ, ఎస్ఐ

కల్వకుర్తిరూరల్: పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా మండలంలో సమస్యాత్మకంగా ఉన్న పోలింగ్ కేంద్రాలను శనివారం సీఐ నాగార్జున, ఎస్ఐ మాధవరెడ్డిలు సందర్శించారు. కురుమిద్ద పోలింగ్ కేంద్రంలో మౌలిక వసతులపై ఆరా తీశారు. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పకడ్బందీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రజలు పోలీసులక సహకరించాలని కోరారు.

హోం ఓటింగ్ పూర్తి



జూపల్లిలో హోం ఓటింగ్ వేస్తున్న వృద్ధురాలు

చారకొండ: పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా అధికారుల ఆదేశాల మేరకు వృద్ధులకు, దివ్యాంగులకు హోం ఓటింగ్ అవకాశం కల్పించారు. మండలంలోని శనివారం ఎన్నికల అధికారులు, మైక్రో అబ్జర్వర్‌తో పాటు వీడియో గ్రాఫర్, పోలీస్ సిబ్బందితో మండలంలోని జూపల్లిలో ఇద్దరు, చంద్రాయన్‌పల్లిలో ఒకరు, శేరిప్పారెడ్డిపల్లి పరిధిలోని తండాలో ఒకరు, మండల కేంద్రంలో ఒకరు హోం ఓటింగ్‌ను సద్వినియోగం చేసుకున్నారు. కార్యక్రమంలో అధికారులు శంకర్ నాయక్, మంజుల, నభి ఉన్నారు.

ఆలయ నిర్మాణానికి సహకరించాలి



ఉప్పల వెంకటేష్‌తో ఆలయ కమిటీ సభ్యులు

కల్వకుర్తి రూరల్: మండలంలోని తర్నికల్‌లో వీరనాగమ్మ దేవాలయ నిర్మాణానికి సహకరించాలని, ఉప్పల చారిటబుల్ ట్రస్టు చైర్మన్ ఉప్పల వెంకటేష్‌ను శనివారం ఆలయ కమిటీ సభ్యులు కలిసి విజ్ఞప్తి చేశారు. దీంతో పాటు హనుమాన్ దేవాలయంలో వంట గది నిర్మాణానికి సహకరించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఉప్పల వెంకటేష్ ఆయా ఆలయాల నిర్మాణానికి సిమెంట్ అందిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు లింగోటి, శ్రీను పాల్గొన్నారు.

ముగిసిన కోదండ రాముడి బ్రహ్మోత్సవాలు



లింగాల: మండల కేంద్రంలోని కోదండరామాలయంలో 15 రోజుల పాటు కొనసాగిన బ్రహ్మోత్సవాలు శనివారం రాత్రి పొన్న సేవతో ముగిశాయి. సీతారామచంద్ర స్వామి సమేత లక్ష్మణ విగ్రహాలను పల్లకిలో ఏర్పాటు చేసి పొన్న వృక్షం కింద అలంకరించారు. పట్టణంలో ప్రధాన వీధుల గుండా ఊరేగించారు. ఆలయ ప్రధాన అర్చకులు రామాచారి, సుదర్శనాచారి ఆధ్వర్యంలో ప్రధాన ఘట్టం సీతారాముల కల్యాణం, పుష్పరథం, విమాన రథోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు పూజారి భాస్కర్, మహిళా అధ్యక్షురాలు ఇందిరమ్మ, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

తాడూరు: మండల కేంద్రంలో కాంగ్రెస్ కార్యకర్త చిన్నయ్య తల్లి నారమ్మ అనారోగ్యంతో శనివారం మృతి చెందింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదేవిధంగా మేడిపూర్‌లో నాయకులు జంగిరెడ్డి కుటుంబానికి సంబంధించిన జంగమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. ఎమ్మెల్యే బాధిత గ్రామానికి చేరుకొని పరామర్శించి ఓదార్చారు.

ఆలయ నిర్మాణానికి రూ.50వేలు విరాళం



వెల్దండ: మండలంలోని పోతేపల్లిలో నూతనంగా నిర్మిస్తున్న హనుమాన్ ఆలయ నిర్మాణానికి లింగమయ్యగౌడ్ శనివారం రూ.50 వేలను విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు ఆయనను శాలువాలతో సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆలయ నిర్మాణ పనులు నాణ్యతగా చేపట్టి త్వరగా పూర్తి చేయాలన్నారు. ఆలయ నిర్మాణానికి దాతలు ముందుకు రావాలన్నారు. అందరి సహకారం ఉంటేనే దేవాలయ నిర్మాణం త్వరగా పూర్తి అయ్యే అవకాశం ఉందన్నారు. మాజీ సర్పంచ్ వెంకటమ్మ, ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామస్తులు ఉన్నారు.

చలివేంద్రం ప్రారంభం



వెల్దండ: మండలంలోని కుప్పగండ్లలో సింగిల్‌విండో డైరెక్టర్ శేఖర్‌ముదిరాజ్ శనివారం ప్రజల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండ తీవ్రత రోజురోజుకు అధికం అవుతుందన్నారు. గ్రామంలోని ప్రజలకు చల్లటి నీరు అందించాలని ఉద్దేశ్యంతో చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. అనంతరం చలివేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు ఓటు వేసి మోసపోవద్దు



చందుబట్లలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే మర్రిజనార్దన్‌రెడ్డి



అచ్చంపేటలో ప్రచారం చేస్తున్న బాలరాజు

నాగర్‌కర్నూల్‌రూరల్: పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటు వేసి మరోసారి మోసపోవద్దని నాగర్‌కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రిజనార్దన్‌రెడ్డి ఓటర్లను కోరారు. శనివారం మండలంలోని చందుబట్ల, గన్యాగుల, పెద్దముద్దునూర్ గ్రామాల్లో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు మద్దతుగా ఆయన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ నెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. గ్యారంటీ పథకాలతో సీఎం రేవంత్‌రెడ్డి మోసం చేస్తున్నారని ఆరోపించారు. పదేళ్ల బీజేపీ పాలనలో రైతులను విస్మరించారన్నారు. కార్యక్రమంలో పలువురు పార్టి నాయకులు పాల్గొన్నారు.

అచ్చంపేట రూరల్: పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు బుద్ధిచెబుతామని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. శనివారం పట్టణంలోని పలు కాలనీల్లో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు మద్దతుగా ఆయన ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా గువ్వల బాలరాజు మాట్లాడుతూ కాంగ్రెస్, బీజేపీ హామీలతో మోసపోవద్దన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నర్సింహగౌడ్, కౌన్సిలర్లు రమేష్‌రావు, తగురం శ్రీను, శ్రీనివాస్‌గౌడ్, అశోక్, నాగరాజు, మల్లేష్ పాల్గొన్నారు.

కొల్లాపూర్ రూరల్: మండలంలోని ముక్కిడిగుండంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రామచంద్రం ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను వివరించారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

తెలకపల్లి: మండల కేంద్రంలో దండోర నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆర్ఎస్ ప్రవీన్ కుమార్‌ను ఎంపీగా గెలపించుకుందామని ఓటర్లను కోరారు. రామన్న, కల్మూరి రాములు, గోపి, సాయికుమార్, బీమయ్య, శివశంకర్, మధు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ నేతకు ఘన నివాళి



నివాళులర్పిస్తున్న రైతు సంఘం నాయకులు

నాగర్‌కర్నూల్‌రూరల్: స్థానిక పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తాలో శనివారం సీపీఐ సీనియర్ నాయకుడు, జాతీయ కార్యదర్శి అతుల్‌కుమార్‌అంజన్ చిత్రపటానికి రాష్ట్ర రైతు సంఘం నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర నాయకుడు వార్ల వెంటకయ్య మాట్లాడుతూ ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని లక్నో పట్టణంలో అనారోగ్యంతో అతుల్‌కుమార్ అంజన్ మృతిచెందడం బాధాకరమన్నారు. రైతుల సమస్యలపై ఆయన నిరంతరం పోరాడారని గుర్తుచేశారు. నల్ల చట్టాలకు వ్యతిరేకంగా పోరాడారన్నారు. దేశసమగ్రత, సమైక్యత కోసం ఎన్నో పోరాటాలు నిర్వహించారని ఆయన లేని లోటు దేశానికి, రైతాంగానికి తీరని లోటు అని అన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు బాలమురళి, మారేడు శివశంకర్, గోపిచారి, శేఖర్, శ్రీనివాస్, మహిళా నాయకురాలు దేవమ్మ, ఈదమ్మ, అలివేత తదితరులు పాల్గొన్నారు.